## AWARENESS PROGRAMME

-->An awareness programme on "Energy Conservation during Energy Conservation"Week (14th – 21st Dec) was conducted by the Department of EEE under the IEEE student branch.




# ఇంధన వనరులను పొదుపుగా వాడాలి




మాట్లాడుతున్న దుర్గాప్రసాద్

మైలవరం: ఇంధన వనరులను పొదుపుగా వాడి భావితరాలకు మార్గదర్శకంగా ఉండాలని విశ్రాంత ఏపీఎస్‌పీడీసీఎల్ ఛీఫ్ ఇంజనీర్ ఎం.దుర్గాప్రసాద్ తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ప్రస్తుత పరిస్థితుల్లో ఇంధన పొదుపు అనే అంశంపై ఇంధన పరిరక్షణ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు అవగాహనా సదస్సు జరిగింది. ఏపీజెన్‌కో ఎనర్జి ఆడిటర్, ఏడీఈ గుప్తా మాట్లాడుతూ ప్రభుత్వం ఏటా డిసెంబర్ 14 నుంచి 20 వరకు ఇంధన పొదుపు వారంగా నిర్వహిస్తోందని, దీనికి చట్టాలను, వాటి ఉద్దేశాలను సోదాహరణగా వివరించారు. రాష్ట్ర ఇందన సంరక్షణ సంస్థ జీఎం జగన్నాథ్ ప్రసంగించారు. కన్వీనర్ డాక్టర్ ఉమావాణి, కళాశాల డైరెక్టర్ ప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ షాహిదా, భాగ్యలక్ష్మి ప్రసం గించారు. విద్యార్థులు పి. సుధాకర్, ఎం. ప్రణీత్ గ్రీన్ బైక్స్ అనే నూతన ఆవిష్కరణతో ఇంధనం పొదుపు చేయవచ్చునని కాలుష్యాన్ని తగ్గించవచ్చునని తెలిపారు. దీంతో వారిని అభినందించారు. కళాశాల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ కె. తిమ్మారెడ్డి, మెకానికల్ డీన్ ప్రొఫెసర్ భూపాల్‌రెడ్డి, సాయిబాబు, దీపక్‌రెడ్డి కోఆర్డినేటర్ రామ లింగేశ్వర ప్రసాద్, పాల్గొన్నారు.


సాక్షి
Sun, 18 December 2016
epaper.sakshi.com//c/15435541